మోసం చంద్రబాబు నైజం

● వైఎస్సార్‌సీపీ జిల్లా అధ్యక్షుడు ధర్మాన కృష్ణదాస్



'బాబు షూరిటీ..మోసం గ్యారెంటీ' క్యూఆర్ కోడ్‌ను ఆవిష్కరిస్తున్న ధర్మాన కృష్ణదాస్, నాయకులు

పోలాకి: పిల్లనిచ్చిన మామ, మహానుభావుడు ఎన్టీఆర్‌నే మోసం చేసిన ఘనుడు చంద్రబాబు అని, ప్రతిసారి ప్రజలను మోసం చేయటం ఆయనకు మామూలేనని మాజీ డిప్యూటీ సీఎం, వైఎస్సార్‌సీపీ జిల్లా అధ్యక్షుడు ధర్మాన కృష్ణదాస్ అన్నారు. గురువారం పోలాకి మండలంలోని సుసరాంలో నిర్వహించిన మండల స్థాయి 'బాబు షూరిటీ–మోసం గ్యారెంటీ' కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఏడాది కాలంలోనే ఈ ప్రభుత్వంపై వెల్లువెత్తుతున్న ప్రజావ్యతిరేకతకు కూటమి నాయకులు సిగ్గుపడాలన్నారు. ఎన్నికల సమయంలో ఇచ్చిన కూటమి మ్యానిఫెస్టోను అమలు చేయకుండా తొలి అడుగు అంటూ గ్రామాల్లో తిరుగుతున్న వైనం చూసి ప్రజలు నవ్వుకుంటున్నారని ఎద్దేవా చేశారు. వైఎస్సార్‌సీపీ అధినేత వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి ఆదేశాల మేరకు పార్టీని క్షేత్రస్థాయిలో సిద్ధం చేస్తున్నామన్నారు. చంద్రబాబు అండ్ కో చేసే అరాచకాలను ప్రజలే ప్రశ్నించేలా కార్యచరణ సిద్ధం చేసినట్లు తెలిపారు. గతంలో అవకాశం వచ్చినప్పుడు కార్యకర్తలకు కొంతమేర నిరాశపర్చిన విషయంపై పలువురు నాయకులు ఆవేదన వ్యక్తం చేసే క్రమంలో మీతో ఏకీభవిస్తున్నానని, భవిష్యత్‌లో అలా జరగదని కృష్ణదాస్ హామీ ఇచ్చారు. డీసీసీబీ మాజీ చైర్మన్ కరిమి రాజేశ్వరరావు మాట్లాడుతూ ప్రభుత్వ వ్యతిరేక విధానాలు, వారి వైఫల్యాలను ఎత్తిచూపాలన్నారు. స్థానిక సంస్థల ఎన్నికల్లో సైతం మన మార్క్ చూపించేందుకు ఇప్పటి నుంచే సిద్ధపడాలన్నారు. పోలాకి జెడ్పీటీసీ ధర్మాన కృష్ణచైతన్య మాట్లాడుతూ.. వనవిష్ణుపురం, రాజపురం, చెల్లాయివలస, ఈదులవలస తదితర చోట్ల అధికార పార్టీ అరాచకాల్లో భాగమైన నాయకులు, అందుకు సహకరించిన అధికారులు చేసిన చర్యలకు ప్రతిచర్యలు భవిష్యత్‌లో చవిచూస్తారని హెచ్చరించారు. కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తరువాత రాజకీయ కక్ష సాధింపుతో తొలగించిన ఉపాధి ఫీల్డ్ అసిస్టెంట్లు, రేషన్ డీలర్లు, సీఎఫ్‌లు, ఆశ కార్యకర్తలను అదే స్థానంలో కొనసాగిస్తామని, వారి స్థానంలో కొనసాగుతున్న వారు తాత్కాలికమేనని తేల్చి చెప్పారు. ఈ కార్యక్రమంలో మండల పరిషత్ సలహాదారు ముద్దాడ బైరాగినాయుడు, ఏఎంసీ మాజీ చైర్మన్ దుంపల భాస్కరరావు, నియోజకవర్గ మహిళా విభాగం అధ్యక్షురాలు జి.వి.రమణి, పార్టీ యువజన విభాగం అధ్యక్షుడు దండి జయప్రకాశ్, సర్పంచ్‌లు, ఎంపీటీసీ సభ్యులు, పార్టీ వివిధ విభాగాల బాధ్యులు పాల్గొన్నారు.



సమావేశంలో పాల్గొన్న నాయకులు, కార్యకర్తలు

కూటమిది అరాచక పాలన

● పాతపట్నం మాజీ ఎమ్మెల్యే రెడ్డి శాంతి



బాబు షూరిటీ.. మోసం గ్యారెంటీ క్యూఆర్ కోడ్‌ను ఆవిష్కరిస్తున్న రెడ్డి శాంతి, నాయకులు

కొత్తూరు: కూటమి ప్రభుత్వ అరాచక పాలనను ప్రజల్లోకి తీసుకెళ్లాలని పాతపట్నం మాజీ ఎమ్మెల్యే, వైఎస్సార్‌సీపీ రాష్ట్ర క్రమ శిక్షణ కమిటీ సభ్యురాలు రెడ్డి శాంతి పిలుపునిచ్చారు. కొత్తూరులోని బోర శ్రీరాములు కల్యాణ మండపంలో బాబు షూరిటీ.. మోసం గ్యారెంటీ, రీకాల్ మేనిఫెస్టోపై వైఎస్సార్‌సీపీ విస్తృత స్థాయి సమావేశాన్ని పార్టీ మండల అధ్యక్షుడు గండివలస ఆనందరావు అధ్యక్షతన గురువారం నిర్వహించారు. రెడ్డి శాంతి మాట్లాడుతూ.. చంద్రబాబు 40 ఏళ్ల రాజకీయ జీవితమంతా ప్రజలను మోసం చేయడమేనన్నారు. 2014 ఎన్నికల్లో మహిళా సంఘాలకు రుణమాఫీ, రైతు రుణమాఫీ రద్దు చేస్తామని చెప్పి.. ఇచ్చిన హామీలు నెరవేర్చలేదన్నారు. గతేడాది జరిగిన ఎన్నికల్లో ఇచ్చిన 145 హామీలకు ఏడాది పూర్తి కావస్తున్నా.. ఒక్క హామీ కూడా సక్రమంగా నెరవేర్చలేదన్నారు. అర్హులందరికీ తల్లికి వందనం మంజూరు చేస్తామని చెప్పి.. నిబంధనల పేరుతో సగం మందికి కూడా ఇవ్వలేన్నారు. అన్నదాత సుఖీభవ పథకాన్ని ఇంతవరకు మంజూరు చేయకుండా రైతులకు అన్యాయం చేస్తున్నారన్నారు. ఎరువులు, విత్తనాలు అవసరమైనవి రైతు సేవా కేంద్రాలకు కేటాయించకపోవడంతో రైతులు నష్టపోతున్నారన్నారు. పాతపట్నం ఎమ్మెల్యే మామిడి గోవిందరావు ఇసుక అక్రమ తవ్వకాలు చేస్తూ ప్రభుత్వ ధనాన్ని దోచుకుంటున్నారని విమర్శించారు. గ్రామాల్లో బెల్టు షాపులు నిర్వహిస్తున్నారన్నారు. ప్రభుత్వ స్థలాలను కబ్జా చేస్తున్నారన్నారు. పీఏసీఎస్ మాజీ చైర్మన్ చింతాడ సూర్యనారాయణ, పార్టీ నాయకుడు టంకాల రమణారావు, సర్పంచ్‌లు బాలకృష్ణ, నాగేంద్ర, రమేష్ మాట్లాడుతూ.. పార్టీ బలోపేతం కోసం శ్రేణులంతా కలిసి పని చేయాలన్నారు. కూటమి నేతలు చేస్తున్న అవినీతిపై గ్రామాల్లో నిలదీయాలన్నారు. బాబు షూరిటీ.. మోసం గ్యారెంటీ కరపత్రాలను ఆవిష్కరించారు. ఎంపీపీ సవర సావిత్రి, జెడ్పీటీసీ సభ్యురాలు కామక భాగ్యవతి, పీఏసీఎస్ మాజీ చైర్మన్ చింతాడ సూర్యనారాయణ, నిమ్మగడ్డ కృష్ణ, సవర రమేష్, ఎంపీటీసీ సభ్యులు అగతమూడి నాగేశ్వరరావు, వనము లక్ష్మీనారాయణ, సర్పంచ్‌లు రంజిత్, ధర్మారావు, సాధుబాబు, తులసీదాస్, సింహాద్రి, బుచ్చిబాబు, సంజీవరావు, అప్పన్న, కృష్ణ మోహన్, యతిరాజు, ఎల్.ఎన్.పేట మండల అధ్యక్షుడు విష్ణు, రెడ్డి రామారావు, రాడ రాజు, గుమ్మయ్య, తదితరులు పాల్గొన్నారు.



సమావేశంలో పాల్గొన్న పార్టీ శ్రేణులు

చంద్రబాబు మోసాలను ఎండగట్టాలి

● వైఎస్సార్‌సీపీ ఆమదాలవలస నియోజకవర్గ సమన్వయకర్త చింతాడ రవికుమార్



మాట్లాడుతున్న చింతాడ రవికుమార్

సరుబుజ్జిలి: సీఎం చంద్రబాబు మోసాలు ప్రజాక్షేత్రంలో ఎండగట్టాలని వైఎస్సార్‌సీపీ ఆమదాలవలస నియోజకవర్గ సమన్వయకర్త చింతాడ రవికుమార్ తెలిపారు. బాబు షూరిటీ.. మోసం గ్యారంటీ, రీకాలింగ్ చంద్రబాబు కార్యక్రమాన్ని గురువారం మండల కేంద్రంలోని ఓ ప్రైవేట్ కల్యాణ మండపంలో నిర్వహించారు. ఈ సందర్భంగా చింతాడ రవికుమార్ మాట్లాడుతూ.. చంద్రబాబు ఎన్నికల సమయంలో ప్రజలకు ఇచ్చిన హామీలను తుంగలోకి తొక్కారన్నారు. తల్లికి వందనం, అన్నదాత సుఖీభవ, ఆడబిడ్డ నిధి, నిరుద్యోగ భృతి ఇస్తామని ప్రజలను నమ్మించి ఓట్లు దండుకొని మోసం చేశారన్నారు. నిరుద్యోగులకు 20 లక్షల ఉద్యోగాలు ఇస్తామని ఊదరగొట్టారన్నారు. తనిఖీల పేరుతో సుమారు 5 లక్షల మంది పింఛన్లను ఈ ప్రభుత్వం రద్దు చేసిందన్నారు. ఆమదాలవలస నియోజకవర్గంలో 48 ప్రాథమిక, 21 ఉన్నత పాఠశాలలను అకారణంగా మూతవేశారన్నారు. ప్రశ్నించిన వారి గొంతునొక్కేందుకు కేసులు పెట్టి జైళ్లలో పెడుతున్నారన్నారు. అవినీతిని ప్రశ్నిస్తామని చెప్పిన ఉపముఖ్యమంత్రి పవన్ కల్యాణ్ తన పదవి కాపాడుకొనేందుకు తాపత్రయపడుతున్నారని విమర్శించారు. ఆమదాలవలస ఎమ్మెల్యే కూన రవికుమార్ ఇసుక, మద్యం అక్రమ వ్యాపారుల వద్ద వాటాలు దండుకొంటున్నారని ఆరోపించారు. చిరుద్యోగులను అకారణంగా తొలగించి వారి పొట్టకొడుతున్నారని, మరలా మన ప్రభుత్వం వచ్చాక వారికి న్యాయం చేస్తామని హామీ ఇచ్చారు. ఎమ్మెల్యే కూన రవికుమార్ తన అర్హత గురించి ప్రశ్నిస్తున్నారని, ఆయన మేనమామ తమ్మినేని సీతారాం, అక్క వాణమ్మ ఇచ్చిన డబ్బులతో చదువుకున్నాడన్నారు. తనని ప్రశ్నించే అర్హత కూనకు కూడా లేదన్నారు. అందరూ ఐక్యంగా పనిచేసి రానున్న ఎన్నికల్లో వైఎస్సార్‌సీపీ విజయానికి కృషి చేయాలని కోరారు. అనంతరం ఇటీవల నియమించిన పార్టీ కమిటీ సభ్యులను ఘనంగా సత్కరించారు. బాబు షూరిటీ.. మోసం గ్యారెంట్ పోస్టర్‌ను ఆవిష్కరించారు. జెడ్పీటీసీ సభ్యుడు సురవరపు నాగేశ్వరరావు, పార్టీ మండల కన్వీనర్ బెవర మల్లేశ్వరరావు, జిల్లా కార్యదర్శులు కింజరాపు సురేష్, బాన్న రాము, ఆమదాలవలస పట్టణ ఉపాధ్యక్షుడు దుంపల శ్యామలరావు, బీసీ సెల్ జిల్లా కన్వీనర్ మూడడ్ల రమణ, వైస్ ఎంపీపీ లావేటి అనిల్, అత్తులూరి రవికాంత్, బద్రి రామారావు, పున్నపురెడ్డి తవిటినాయుడు, ఇల్లాకుల ప్రకాష్, బొడ్డేపల్లి హరి, కొవిలాపు చంద్రశేఖర్, ఎడ్ల ఈశ్వరరావు, సర్పంచ్‌లు, ఎంపీటీసీలు, అనుబంధ విభాగాల సభ్యులు పాల్గొన్నారు.



హాజరైన నాయకులు, కార్యకర్తలు

క్లుప్తంగా

నియామకం..



శ్రీనివాసరావు

ఆమదాలవలస: వైఎస్సార్‌సీపీ ఆమదాలవలస నియోజకవర్గ ఎంప్లాయిస్ అండ్ పెన్షనర్ల విభాగం అధ్యక్షుడిగా సిరిపల్లి శ్రీనివాసరావును నియమించినట్లు పార్టీ కేంద్ర కార్యాలయం నుంచి గురువారం ఒక ప్రకటన విడుదల చేశారు. ఆయన నియామకం పట్ల పార్టీ నియోజకవర్గ సమన్వయకర్త చింతాడ రవికుమార్, పార్టీ నాయకులు, కార్యకర్తలు హర్షం వ్యక్తం చేశారు. ఆయనకు అభినందనలు తెలిపారు.


భావాలను వ్యక్తపరిచేవే ఎమోజీలు



ఎమోజీలపై చిత్రలేఖనం వేసి చూపిస్తున్న విద్యార్థులు

పాతపట్నం: మనసులోని భావాలను వ్యక్తం చేయడానికి కొన్నిసార్లు పదాలు చాలవు, ఆధునిక కాలంలో సోషల్ మీడియా వచ్చాక భావాలను వ్యక్తం చేయడానికి నేడు మనం ఎమోజీలను వాడుతున్నామని పాతపట్నం ప్రభుత్వ ఉన్నత పాఠశాల హెచ్ఎం ఎస్.వైకుంఠరావు అన్నారు. పాఠశాలలో వరల్డ్ ఎమోజీ డేను గురువారం నిర్వహించారు. ఈ సందర్భంగా హెచ్ఎం మాట్లాడుతూ మనలోని భావాలైన బాధ, కోపం, ఆనందం, భక్తి, విధేయత మొదలైన వాటిని చాలా సులభంగా చెప్పేందుకు ఎమోజీలు చక్కగా ఉపయోగపడతాయన్నారు. విద్యార్థులకు ఎమోజీలపై చిత్రలేఖన పోటీలు నిర్వహించారు. కె.తారకరామారావు, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

బీఎల్‌ఓలకు సర్టిఫికెట్ల పంపిణీ



సర్టిఫికెట్లతో బీఎల్‌ఓలు

పాతపట్నం: కేంద్ర ఎన్నికల సంఘం ఆదేశాల మేరకు పాతపట్నం నియోజకవర్గ కేంద్రంలో బీఎల్‌ఓలకు నిర్వహించిన శిక్షణ కార్యక్రమం గురువారంతో ముగిసింది. పాతపట్నం, మెళియాపుట్టి, కొత్తూరు, హిరమండలం, ఎల్.ఎన్.పేట మండలాలకు చెందిన బీఎల్‌ఓలకు గత పది రోజులుగా శిక్షణ ఇచ్చారు. శిక్షణ అనంతరం ఆన్‌లైన్‌లో బీఎల్‌ఓలకు పరీక్షలు నిర్వహించగా అందరూ ఉత్తీర్ణత సాధించారు. వారందరికీ ఏఈఆర్‌ఓ ఎన్.ప్రసాదరావు సర్టిఫికెట్లు పంపిణీ చేశారు. ఏఈఆర్‌ఓ మాట్లాడుతూ పోలింగ్ కేంద్రాల్లో బీఎల్‌ఓలు అప్రమత్తంగా ఉండాలన్నారు. ఓటర్ల జాబితాలో ఎటువంటి పొరపాట్లు లేకుండా చూడాలన్నారు. డిప్యూటీ తహసీల్దార్ బి.వి.రమణ, ఎలక్షన్ డీటీ కె.నారాయణ, డీటీ సునిల్ కుమార్, సీఎస్‌డీటీ కుమారి, మండల సర్వేయర్ మహేష్ పాల్గొన్నారు.

బాధ్యతల స్వీకరణ

పాతపట్నం: స్థానిక ఎంపీడీఓ కార్యాలయంలో డిప్యూటీ ఎంపీడీఓగా వాన రవీంద్ర గురువారం బాధ్యతలు స్వీకరించారు. ఈయన జిల్లా పరిషత్ కార్యాలయం నుంచి ఇక్కడకు బదిలీపై వచ్చారు. ఇక్కడ ఇన్‌చార్జి డిప్యూటీ ఎంపీడీఓగా పాతపట్నం పంచాయతీ ఈఓ రామచంద్రరావు ఇంతవరకు పనిచేశారు. డిప్యూటీ ఎంపీడీఓకు మండల పరిషత్ కార్యాలయ సిబ్బంది పుష్పగుచ్ఛం ఇచ్చి శుభాకాంక్షలు తెలిపారు.

సమ్మె నోటీసు అందజేత



సమ్మె నోటీసు అందజేస్తున్న అంగన్‌వాడీలు

ఆమదాలవలస: ఈ నెల 21న పట్టణంలోని సీడీపీఓ కార్యాలయం వద్ద చేపట్టనున్న అంగన్‌వాడీ కార్యకర్తల ధర్నాకు, సమ్మెకు సంబంధించి నోటీసును గురువారం అందజేశారు. సీడీపీఓ నాగమణి అందుబాటులో లేకపోవడంతో జూనియర్ అసిస్టెంట్ అమర్‌నాథ్‌కు నోటీసును అందజేశారు. ఈ సందర్భంగా అంగన్‌వాడీ కార్యకర్తలు మాట్లాడుతూ.. చిన్నారుల హాజరును కచ్చితంగా నమోదు చేసేందుకు ప్రభుత్వం అమలు చేస్తున్న 'ఫేస్ రికగ్నైజ్ యాప్'ను నిలిపివేయాలన్న డిమాండ్‌తో ధర్నా నిర్వహిస్తున్నట్లు తెలిపారు. మధ్యాహ్నం 2 గంటలకు సీడీపీఓ కార్యాలయం వద్దకు సెక్టార్ పరిధిలోని కార్యకర్తలంతా హాజరై ధర్నాలో పాల్గొనాలని పిలుపునిచ్చారు. అంగన్‌వాడీలు కృష్ణవేణి, సునీత, స్వాతి, తదితరులు పాల్గొన్నారు.

ఆలయాల్లో సీసీ కెమెరాలు ఏర్పాటు చేయాలి

కొత్తూరు: ఆలయాల్లో సీసీ కెమెరాలు ఏర్పాటు చేయాలని స్థానిక సీఐ చింతాడ ప్రసాదరావు ఆలయ కమిటీలకు సూచించారు. మండలంలోని పొనుటూరు గ్రామంలోని దేవాలయాలను గురువారం తన సిబ్బందితో కలిసి సందర్శించారు. ఆలయాల రక్షణ కోసం కమిటీలు తగిన ఏర్పాట్లు చేసుకోవాలన్నారు. అవసరమైతే ఆలయం వద్ద ప్రతీ రోజు రాత్రి ఒకరు చొప్పున కాపలా ఉండాలన్నారు. ఆలయాల్లో విలువైన ఆభరణాలను జాగ్రత్తగా భద్రపరచాలన్నారు. గ్రామాలకు దూరంగా ఉన్న ఆలయాల్లో విలువైన వస్తువులు ఉంచొద్దన్నారు. అనంతరం గ్రామంలోని మహిళలతో సమావేశం నిర్వహించారు. బంగారు ఆభరణాలు వేసుకొని ఒంటరిగా బయటకు వెళ్లవద్దన్నారు.

నేడు వైఎస్సార్‌సీపీ సమావేశం

జలుమూరు: ఈ నెల 18వ తేదీన మండలంలోని కొండపోలవలస ఎస్‌జీటీ ఫంక్షన్ హాల్‌లో మధ్యాహ్నం 2 గంటల నుంచి వైఎస్సార్‌సీపీ మండల విస్తృత స్థాయి సమావేశం నిర్వహించనున్నారు. ఈ మేరకు ఎంపీపీ వాన గోపి, పార్టీ మండల అధ్యక్షుడు కనుసు సీతారం గురువారం ఒక ప్రకటనలో తెలిపారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా మాజీ డిప్యూటీ సీఎం, పార్టీ జిల్లా అధ్యక్షుడు ధర్మాన కృష్ణదాస్, పోలాకి జెడ్పీటీసీ సభ్యుడు ధర్మాన కృష్ణచైతన్య హాజరవుతారన్నారు. బాబు షూరిటీ.. మోసం గ్యారంటీ, రీకాల్ మేనిఫెస్టోపై చర్చిస్తామన్నారు. నియోజకవర్గ, మండల అనుబంధ విభాగాల అధ్యక్షులు, కార్యవర్గ సభ్యులు, ఎంపీటీసీలు, సర్పంచ్‌లు, కార్యకర్తలు, అభిమానులు పాల్గొని విజయవంతం చేయాలని కోరారు.


ఎల్.ఎన్.పేట మండలంలో..

హిరమండలం: ఈ నెల 18వ తేదీన ఎల్.ఎన్.పేట మండలంలోని చిన్నకొల్లివలసలో వైఎస్సార్‌సీపీ మండల విస్తృత స్థాయి సమావేశం నిర్వహించనున్నారు. ఈ మేరకు పార్టీ మండల అధ్యక్షుడు పెనుమజ్జి విష్ణుమూర్తి, ఎంపీపీ రెడ్డి జ్యోతిలక్ష్మి గురువారం ఒక ప్రకటనలో తెలిపారు. పార్టీ రాష్ట్ర క్రమ శిక్షణ కమిటీ సభ్యురాలు, పాతపట్నం మాజీ ఎమ్మెల్యే రెడ్డి శాంతి హాజరవుతారన్నారు. ఈ సమావేశం సాయంత్రం 3 గంటలకు ప్రారంభమవుతుందన్నారు. మండలంలోని పార్టీ నాయకులు, కార్యకర్తలు, అభిమానులు పాల్గొని విజయవంతం చేయాలని కోరారు.

పొందూరు మండలంలో..

పొందూరు: ఈ నెల 18వ తేదీన పొందూరులోని ఎస్ఆర్ ఫంక్షన్ హాల్‌లో వైఎస్సార్‌సీపీ మండల విస్తృత స్థాయి సమావేశం మధ్యాహ్నం 3.30 గంటలకు నిర్వహించనున్నారు. పార్టీ మండల అధ్యక్షుడు కొంచాడ రమణమూర్తి గురువారం తెలిపారు. మాజీ స్పీకర్ తమ్మినేని సీతారాం, ఆమదాలవలస నియోజకవర్గ సమన్వయకర్త చింతాడ రవికుమార్ హాజరవుతారన్నారు. ఈ కార్యక్రమానికి జెడ్పీటీసీ సభ్యుడు, ఎంపీటీసీ సభ్యులు, సర్పంచ్‌లు, నాయకులు, అభిమానులు, పార్టీ కార్యవర్గ కమిటీ సభ్యులు హాజరుకావాలని కోరారు.

19న కాగువాడలో..



మాట్లాడుతున్న పార్టీ జిల్లా సెక్రటరీ అమర రమణ

పాతపట్నం: ఈ నెల 19వ తేదీన మండలంలోని కాగువాడ గ్రామంలో బాబు షూరిటీ..మోసం గ్యారెంటీపై వైఎస్సార్‌సీపీ మండల విస్తృత స్థాయి సమావేశం నిర్వహించనున్నట్లు పార్టీ జిల్లా సెక్రటరీ అమర రమణ అన్నారు. గురువారం కాగువాడలో విలేకర్లతో మాట్లాడారు. పార్టీ రాష్ట్ర క్రమశిక్షణ కమిటీ సభ్యురాలు, పాతపట్నం మాజీ ఎమ్మెల్యే రెడ్డి శాంతి ఆధ్వర్యంలో సమావేశం జరుగుతుందన్నారు. పార్టీ అనుబంధ సంఘాల ప్రతినిధులు, సర్పంచ్‌లు, ఎంపీటీసీలు, నాయకులు, కార్యకర్తలు, శ్రేణులు పాల్గొని విజయవంతం చేయాలని కోరారు. ఈ సమావేశంలో మండల కో ఆప్షన్ సభ్యుడు మాధవ్ పుల్లాయ్, ఎంపీటీసీ సభ్యురాలు అమర ఉష, పార్టీ నాయకుడు ఎం.తాతయ్య, గణపతి మధుబాబు, చైతన్య పుల్లాయ్, తదితరులు పాల్గొన్నారు.

కాంట్రాక్ట్ కార్మికులను పర్మినెంట్ చేయాలి

● సీఐటీయూ జిల్లా ప్రధాన కార్యదర్శి తేజేశ్వరరావు



నిరసన తెలుపుతున్న సీఐటీయూ నాయకులు, మున్సిపల్ పారిశుద్ధ్య కార్మికులు

ఆమదాలవలస: ఆప్కాస్‌లో ఉన్న మున్సిపల్ పారిశుద్ధ్య కాంట్రాక్టు కార్మికులందరినీ పర్మినెంట్ చేయాలని సీఐటీయూ జిల్లా ప్రధాన కార్యదర్శి పి.తేజేశ్వరరావు రాష్ట్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. పట్టణంలోని మోణింగి వారి వీధిలో ఉన్న మస్టర్ పాయింట్ వద్ద రాష్ట్ర వ్యాప్త మున్సిపల్ కార్మికుల పిలుపులో భాగంగా గురువారం సమ్మె నిర్వహించారు. పట్టణంలోని లక్ష్మీనగర్ జంక్షన్ నుంచి వన్ వే జంక్షన్ వద్ద ఉన్న గాంధీ విగ్రహం వరకు ర్యాలీ నిర్వహించారు. ఈ సందర్భంగా తేజేశ్వరరావు మాట్లాడుతూ.. ఇంజినీరింగ్ కార్మికులు, పారిశుద్ధ్య కార్మికులకు జీఓ 36 ప్రకారం రూ.26 వేలు వేతనాలు ఇవ్వాలని డిమాండ్ చేశారు. కార్మికులందరికీ ప్రభుత్వ సంక్షేమ పథకాలు అమలు చేయాలని, రేషన్ కార్డులు మంజూరు చేయాలన్నారు. రిటైరై చనిపోయిన కార్మికుల కుటుంబంలో ఒకరికి ఉద్యోగం ఇవ్వాలని, గత సమ్మె కాలంలోని హామీలు అమలు చేయాలని, తదితర డిమాండ్లతో సమ్మె నిర్వహించారు. ఏపీ మున్సిపల్ వర్కర్స్–ఎంప్లాయీస్ ఫెడరేషన్ అధ్యక్షుడు తాడి సంతోష్, ప్రధాన కార్యదర్శి నీలాపు రాజేష్, కోశాధికారి జె.శ్రీనివాసరావు, నాయకులు కె.తారకేశ్వరరావు, కె.ధనలక్ష్మి, ఎస్.రమ, కె.ఈశ్వరరావు, కె.నీలమ్మ, ఎ.శ్రీనివాస్, డి.రాజేష్, తదితరులు పాల్గొన్నారు.

కేంద్ర బృందం పరిశీలన



పారిశుద్ధ్య పనులను పరిశీలిస్తున్న కేంద్ర బృందం

పొందూరు: కేంద్ర ప్రభుత్వ నిధులతో పొందూరు మేజరు పంచాయతీలో నిర్వహిస్తున్న పారిశుద్ధ్య పనులను గురువారం కేంద్ర స్వచ్ఛ పర్యవేక్షణ గ్రామీణ సర్వే బృందం సభ్యులు పరిశీలించారు. కేంద్ర ప్రభుత్వం పంచాయతీలకు అందిస్తున్న సాధారణ నిధులను పారిశుద్ధ్య పనులకు ఏవిధంగా వినియోగిస్తున్నారనే అంశంపై ఈ బృందం పరిశీలించి కేంద్రానికి నివేదిక అందిస్తుంది. మేజరు పంచాయతీలోని పలు వీధుల్లో పారిశుద్ధ్యాన్ని పరిశీలించారు. కేంద్ర బృందం సభ్యురాలు, రీసెర్చ్ అసిస్టెంట్ ఎ.పుణ్యశ్రీ, డీపీఆర్‌సీ సత్యనారాయణ, ఈఓ మోహన్‌బాబు, తదితరులు పాల్గొన్నారు.

ఎరువుల షాపులపై విజిలెన్స్ దాడులు



ఎరువుల దుకాణంలో రికార్డులు తనిఖీ చేస్తున్న విజిలెన్స్ అధికారులు

ఆమదాలవలస: పట్టణంలోని ఎరువుల షాపుల్లో వ్యవసాయశాఖ, విజిలెన్స్ అధికారులు గురువారం దాడులు చేసి రికార్డులను తనిఖీ చేశారు. ఈ సమాచారం తెలుసుకున్న పలువురు వ్యాపారులు దుకాణాలను మూసివేసినట్లు సమాచారం. ఈ దాడుల్లో సహాయ వ్యవసాయ సంచాలకులు బి.విజయప్రసాద్, విజిలెన్స్ సర్కిల్ ఇన్స్‌పెక్టర్ ఆడారి సంతోష్ కుమార్, మండల వ్యవసాయ అధికారి మెట్ట మోహన్‌రావు, డీఏఓ ఆఫీస్ వ్యవసాయ అధికారి సురేష్, ఏఈఓ సంతోష్, తదితరులు పాల్గొన్నారు.

పారిశుద్ధ్య పనుల పరిశీలన

హిరమండలం: వర్షా కాలం దృష్ట్యా పారిశుద్ధ్య పనుల నిర్వహణలో జాగ్రత్తలు తీసుకోవాలని ఎంపీడీఓ ఆర్.కాశీప్రసాద్ అన్నారు. పిండ్రువాడలో చెత్త సేకరణ, పారిశుద్ధ్య పనులను పరిశీలించారు. తడి, పొడి చెత్తలను వేర్వేరుగా సేకరించాలన్నారు. ఇంటి పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలని సూచించారు. డిప్యూటీ ఎంపీడీఓ గోవిందరావు, పంచాయతీ కార్యదర్శి ప్రవీణ్, ఇంజినీరింగ్ అసిస్టెంట్ తేజ, క్లాప్ మిత్రలు పాల్గొన్నారు.

పరామర్శ..



ఆఫీస్ కుటుంబాన్ని పరామర్శిస్తున్న రెడ్డి శాంతి

కొత్తూరు: మండలంలోని నేరడి ఎంపీటీసీ సభ్యురాలు బోర కమలమ్మ అత్త, వైఎస్సార్‌సీపీ నాయకుడు ఆఫీస్ తల్లి అమ్మన్నమ్మ ఇటీవల అనారోగ్యంతో మృతి చెందారు. ఆ కుటుంబాన్ని పాతపట్నం మాజీ ఎమ్మెల్యే రెడ్డి శాంతి గురువారం పరామర్శించారు. మెట్టూరు బిట్–2 ఆర్ఆర్ కాలనీకి చెందిన వైఎస్సార్ సీపీ నాయకుడు పెదకోట రామారావు కిడ్నీ వ్యాధితో బాధపడుతున్న విషయం తెలుసుకుని ఆయనను పరామర్శించారు. పరామర్శించిన వారిలో పీఏసీఎస్ మాజీ చైర్మన్ చింతాడ సూర్యనారాయణ, పార్టీ మండల అధ్యక్షుడు గండివలస ఆనందరావు, సర్పంచ్ యర్లంకి ధర్మారావు, మతం పూర్ణ, తదితరులు ఉన్నారు.

● గ్రామదేవతకు చల్లదనం..



సారవకోట మండలంలోని చీడిపూడి గ్రామంలో గురువారం ఆషాఢ వారాలు ఘనంగా నిర్వహించారు. మహిళలంతా ఘటాలతో గ్రామంలోని అమ్మవారు, గ్రామదేవత ఆలయాలకు వెళ్లి చల్లదనం చేశారు. ప్రత్యేక పూజలు నిర్వహించి మొక్కులు తీర్చుకున్నారు. - సారవకోట

నవోదయకు ఎంపిక



సంజనప్రియను అభినందిస్తున్న స్కూల్ డైరెక్టర్ హరినారాయణ

సరుబుజ్జిలి: వెన్నెలవలస జవహర్ నవోదయ విద్యాలయం విడుదల చేసిన 3వ విడత ఫలితాల్లో రొట్టవలస కేరళ ఇంగ్లిష్ మీడియం స్కూల్ విద్యార్థి యారబాటి సంజనప్రియ ఎంపికైనట్లు స్కూల్ డైరెక్టర్ బెవర హరినారాయణ గురువారం తెలిపారు. విద్యార్థి స్వగ్రామం సూర్యనారాయణపురం. విద్యార్థిని ఎంపిక పట్ల స్కూల్ ప్రిన్సిపాల్ బెవర కృష్ణవేణి, అధ్యాపకులు, గ్రామస్తులు అభినందించారు. ఈ ఏడాది స్కూల్ నుంచి ముగ్గురు విద్యార్థులు ఎంపికయ్యారు.

అంధకారంలో కొత్తవీధి



చీకటిలో ఉన్న కొత్తవీధి

ఆమదాలవలస: మున్సిపాలిటీ పరిధి 18వ వార్డు కొత్తవీధిలో గడచిన రెండు రోజులుగా వీధి దీపాలు వెలగకపోవడంతో స్థానికులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. రాత్రిపూట వాహనదారులు, పాదచారులు ప్రమాదాలకు గురవుతున్నారు. ఈ విషయాన్ని అదే ప్రాంతానికి చెందిన మాజీ ఏఎంసీ బూర్లె సీతారాం.. విద్యుత్ సిబ్బంది దృష్టికి పలుమార్లు తెలిపినప్పటికీ సమస్య పరిష్కారం కాలేదన్నారు. ప్రజల భద్రత దృష్ట్యా సంబంధిత అధికారులు తక్షణమే స్పందించి వీధి దీపాలు బాగు చేయాలని కోరారు.

నేడు విద్యుత్ సరఫరాకు అంతరాయం

పాతపట్నం: ఈ నెల 18వ తేదీల్లో పాతపట్నం సబ్ స్టేషన్ పరిధిలో విద్యుత్ లైన్ మరమ్మతులు, కొత్త విద్యుత్ లైన్ వేయడం వంటి పనులు చేపట్టనున్నారు. ఈ మేరకు టెక్కలి విద్యుత్ శాఖ ఈఈ జి.శంకరరావు గురువారం తెలిపారు. ఉదయం 8 నుంచి మధ్యాహ్నం 2 గంటల వరకు విద్యుత్ సరఫరాలో అంతరాయం ఏర్పడుతుందన్నారు.

మెళియాపుట్టి: మండలంలోని గొప్పిలి ఉపకేంద్రంలో ఉన్న గ్రామాలకు శుక్రవారం విద్యుత్ సరఫరాలో అంతరాయం కలగనున్నట్లు టెక్కలి విద్యుత్ డివిజన్ ఎగ్జిక్యూటివ్ ఇంజినీర్ నరసింహకుమార్ తెలిపారు. 33 కేవీ లైన్ మరమ్మతులు చేపడతామన్నారు. ఉదయం 8 నుంచి మధ్యాహ్నం 2 గంటల వరకు ఈ పరిధిలోని గ్రామాలకు విద్యుత్ సరఫరా నిలిపివేస్తామన్నారు.

హిరమండలం: హిరమండలం విద్యుత్ సబ్‌స్టేషన్ పరిధిలో శుక్రవారం కొత్త బ్రేకర్ ఏర్పాటు చేయనున్నట్లు టెక్కలి డివిజన్ విద్యుత్‌శాఖ ఈఈ తెలిపారు. హిరమండలం, ఎల్.ఎన్.పేట మండలాల పరిధిలోని అన్ని గ్రామాలకు ఉదయం 10 గంటల నుంచి సాయంత్రం 4 గంట వరకు విద్యుత్ సరఫరా నిలుపవేస్తామన్నారు.

నరసన్నపేట: ఈ నెల 18వ తేదీన మండలంలోని దేవాది విద్యుత్ సబ్ స్టేషన్ పరిధిలో గల 11 కేవీ కిల్లాం ఫీడర్‌లో చెట్ల కొమ్మలు, మరమ్మతులు నిర్వహించనున్నారు. ఈ మేరకు టెక్కలి ఈఈ తెలిపారు. ఈ పరిధిలోని అన్ని గ్రామాలకూ ఉదయం 8 నుంచి మధ్యాహ్నం 2 గంటల వరకు విద్యుత్ సరఫరాకు అంతరాయం కలుగుతుందన్నారు. వినియోగదారులు సహకరించాలన్నారు.